రోడ్లను పరిశీలించిన అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

# మార్క్ ఫెడ్ ద్వారా 4,817 క్వింటాళ్ల ఉల్లి కొనుగోలు

## - రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

ఉల్లి రైతులను ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని, గత మూడు రోజులుగా కర్నూలు మార్కెట్ యార్డులో రైతుల నుండి 4817 క్వింటాళ్ల ఉల్లిని మార్క్ ఫెడ్ ద్వారా క్వింటాల్ రూ. 1200లతో కొనుగోలు చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత తెలిపారు. మంగళవారం కర్నూలు మార్కెట్ యార్డులో కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉల్లి రైతులు నష్టపోకుండా ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆగస్టు మాసంలో కురిసిన వర్షాల వల్ల నష్టపోతున్న ఉల్లి రైతులను తక్షణమే ఆదుకోవాలని ముఖ్యమంత్రి ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారని తెలిపారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1200 లు మద్దతు ధర ప్రకటించి, ఉల్లి కొనుగోలుకు తగిన చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఆదివారం 212 క్వింటాళ్ళు, సోమవారం నాడు 1525 క్వింటాళ్ళు, మంగళవారం 3080 క్వింటాళ్ల మొత్తం 4817 క్వింటాళ్లను ఉల్లిని మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసిందని కమిషనర్ తెలిపారు. ట్రేడర్ల ద్వారా సోమవారం, మంగళవారం రెండు రోజుల్లో కేవలం 233 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు జరిగిందని కమిషనర్ తెలిపారు. రైతు బజార్లు , మార్క్ ఫెడ్ ద్వారా మొత్తం 5846 క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేశామని కమిషనర్ తెలిపారు. ఫీల్డ్ లో ఉన్న 3400 మెట్రిక్ టన్నుల ఉల్లిని కొనుగోలు చేసేందుకు అధికారులు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. ఏ ఒక్క ఉల్లి రైతు కూడా నష్ట పోకూడదని రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలు చేస్తుందని కమిషనర్ పేర్కొన్నారు. రైతులు తొందర పడి పంటను కోయవద్దని, కోతకు వచ్చేవరకు తమ పొలంలో ఉంచి గడ్డ మంచి సైజుకు వచ్చిన తరువాత కోత మొదలు పెట్టాలని,ఉల్లిని బాగా ఆరబెట్టుకుని, గ్రేడింగ్ చేసి, మార్కెట్ కి తీసుకురావాలని కమిషనర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, మార్కెటింగ్ ఎడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ ఆర్. జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

మార్కెట్‌లో పర్యటిస్తున్న కమిషనర్, అధికారులు

# సుందరీకరణ, రోడ్ల నిర్మాణంపై కలెక్టర్ అసంతృప్తి

## - 30 నాటికి పూర్తి చేయాలని ఆదేశం
## - నగరంలో పనులను పరిశీలించిన కలెక్టర్ రంజిత్ బాషా

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

కర్నూలు నగరంలో చేపడుతున్న సుందరీకరణ, రోడ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయడంపై కలెక్టర్ రంజిత్‌బాష అసంతృప్తి చేశారు. ఈ పనులకు సంబంధించి నిధులు మంజూరు చేసి ఆరు నెలలు పూర్తయిందని, ఇప్పటికీ కూడా పనులు పూర్తి చేయకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 30నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించారు. మంగళవారం నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల, విజ్ఞాన మందిర్, బంగారుపేట, మున్సిపల్ కార్యాలయం, సుంకేసుల రోడ్, తదితర ప్రాంతాల్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ, రోడ్డు నిర్మాణం, సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సి క్యాంప్ నుండి విజ్ఞాన మందిర్ వరకు, విజ్ఞాన మందిర్ నుండి బి క్యాంప్ ఆటో స్టాండ్ వరకు జరుగుతున్న రోడ్ విస్తరణ పనులు, బంగారు పేట జంక్షన్ నుండి ఆర్ ఎస్ రోడ్ వరకు చేపడుతున్న కొత్త డివైడర్ నిర్మాణం, సుందరీకరణ పనులు, మదర్ థెరిసా సర్కిల్ నుండి ఘంటసాల సర్కిల్ వరకు జరుగుతున్న కొత్త డివైడర్ నిర్మాణం, సుందరీకరణ పనులు, సెయింట్ జోసెఫ్ కాలేజ్ నుంచి హిందూ స్మశాన వాటిక వరకు జరుగుతున్న రోడ్ విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతగా చేయాలని అధికారులను ఆదేశించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ కింద నిధులు విడుదల కానున్నాయని, అందుకు సంబంధించిన ప్రతిపాదన లు సిద్ధం చేయాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం మునగాల పాడు సర్కిల్‌వద్ద , సంతోష్ నగర్ సర్వీస్ రోడ్ వద్ద ఉన్న స్పాట్‌హోళ్లను పూడ్చి, రోడ్ల మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు.. అనంతరం వినాయక ఘాట్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. వినాయక నిమజనం కార్యక్రమానికి సంబంధించి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్ అండ్ బి ఎస్ఇ మహేశ్వర రెడ్డి, మున్సిపల్ కార్యాలయం ఎస్ఇ శేష సాయి, మున్సిపల్ ఇంజనీర్ లు, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

**- సిఐటియు నాయకులు**

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

సంఘటిత అసంఘటిత కార్మికుల స్కీమ్ వర్కర్ల సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు న్యూ సిటీ మూడో మహాసభ కోరింది. మంగళవారం కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో మూడవ నగర మహాసభలో నూతన కమిటీ ఎన్నిక, సంఘటిత ,అసంఘటిత కార్మికుల సమస్యల పైన చేసిన తీర్మానాల పైన సిఐటియు న్యూ సిటీ కమిటీ ఆఫీస్ బేరర్స్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన నగర కార్యదర్శి ఆర్.నరసింహులు, అధ్యక్షులు వై.నగేష్, కోశాధికారి సిహెచ్.సాయిబాబా, ఆఫీస్ బేరర్స్ టి.రాముడు, కె.సుధాకరప్ప, జిపిసు, కె.ప్రభాకర్ పాల్గొన్నారు. సిఐటియు న్యూ సిటీ నగర కార్యదర్శి ఆర్ నరసింహులు మాట్లాడుతూ సోమవారం న్యూ సిటీ కమిటీ నగర మూడవ మహాసభ కెకె భవన్ నిర్వహించామన్నారు. మహాసభకు 110 మంది ప్రతినిధులు హాజరయ్యారని, యూనియన్లకు సంబంధించిన ప్రతినిధులు చాలా ఉత్సాహంగా కార్మికుల సమస్యలపై చర్చల్లో పాల్గొన్నారన్నారు. అసంఘటిత రంగాలైన ఆటో కార్మికుల సమస్యల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికుల పట్ల దుర్మార్గంగా చట్టాలను చేస్తూ వారి హక్కులను హరిస్తున్నదని తెలిపారు. వారి సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభించి పెండింగులో ఉన్న క్లెయిములకు వెంటనే నిధులు విడుదలచేసి కార్మికులను ఆదుకోవాలని లేనిపక్షంలో ఈనెల15న విజయవాడ రాష్ట్ర లేబర్ కమిషన్ ఆఫీసును ముట్టడిస్తామని తెలిపారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని 45 ఏళ్ల రాకముందే మూటలు మోసి మోసి మోచేతులు మోకాళ్ళ నడుము ఎముకలు అరిగిపోయి చిన్న వయసులోనే కుటుంబానికి భారంగా మారుతున్నారు. ప్రభుత్వము వెంటనే హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ప్రారంభించి ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేసి అనారోగ్య బారిన బడిన కార్మికులకు రూ.పదివేల పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాసభ చేసిన తీర్మానాలను ప్రభుత్వం వెంటనే స్పందించి పనిచేయకపోతే రాబోయే రోజుల్లో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటం ద్వారా ఈ ప్రభుత్వాల మెడలు వంచి పని చేయించుకునే విధంగా పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కోశాధికారి సిహెచ్ సాయి బాబా మాట్లాడుతూ మహాసభలో 15 మంది ఆఫీస్ బేరర్స్ 36 మంది కమిటీ సభ్యులతో మొత్తం 51 మంది తో నూతననగర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుందన్నారు. ఈ కమిటీ రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాడుతుందని తెలిపారు.

నరసింహులు

నగేష్

# నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రత

## - 4న నగరంలో ట్రాఫిక్ మళ్లింపు -1,858 మంది పోలీసులతో భద్రత
## - డ్రోన్, సిసి కెమెరాలు, వీడియో కెమెరాల చిత్రీకరణ
## - ప్రశాంతతకు అన్ని వర్గాల ప్రజలూ సహకరించాలి : ఎస్పి విక్రాంత్ పాటిల్

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**

కర్నూలులో ఈనెల 4న 730 గణేష్ విగ్రహాల నిమజ్జనం చేస్తున్న సందర్భంగా జిల్లా పోలీసుశాఖ కట్టుదిట్టమైన భారీ భద్రతా చర్యలు చేపట్టిందని, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పిలు12 మంది, డిఎస్‌పిలు72 మంది, సిఐలు , ఆర్ ఐలు , 146 మంది , ఎస్ఐలు 412 , ఎఎస్ఐలు. హెడ్ కానిస్టేబుల్స్ 718 మంది, పోలీసు కానిస్టేబుల్స్ , 14 ఎఆర్ సెక్షన్లు, 34 మంది మహిళా పోలీసులు, 17 స్పెషల్ పార్టీ పోలీసులు, 459 మంది హోంగార్డులను మొత్తం 1,858 పోలీసులను మోహరింపజేశామన్నారు. ఎవరికీ అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిమజ్జన ప్రక్రియ సంతోషంగా జరుపుకోవాలని ఎస్పి జిల్లా ప్రజలకు , గణేష్ ఉత్సవ విగ్రహ నిర్వహకులకు సూచనలు, సలహాలు తెలిపారు. విగ్రహాల నిర్వహకులు సమయపాలన పాటిస్తూ విగ్రహాల ఊరేగింపునకు అవసరమైన వాహనాలను, క్రేన్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విగ్రహాల ఊరేగింపు వాహనాల పై చిన్నపిల్లలు ఉండకుండా ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో కెసి కెనాల్ ఘాట్లు, కాలువలకు పిల్లలు, మహిళలను దూరంగా ఉంచాలన్నారు. ఊరేగింపులో వినాయక విగ్రహాలు తరలించే సమయంలో కరెంటు తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలను గౌరవించాలన్నారు. అల్లరి మూకలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. బాంబు డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు చేస్తున్నామన్నారు. అనుమానిత వస్తువులు , వ్యక్తులు తారసపడితే డయల్ 100 లేదా డయల్ 112 కు, స్థానిక పోలీసులకు ప్రజలు సమాచారం అందించాలన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**4న నగరంలో ట్రాఫిక్ మళ్లింపు**

నిమజ్జనం సందర్భంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్లింపు, వాహనచోదకులు, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాలి. గణేష్ నిమజ్జనం సందర్భంగా సెప్టెంబర్ 4న గురువారం ఉదయం 10 గంటల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు నగరంలో ట్రాఫిక్ ను మళ్లించినట్లు ఎస్పి విక్రాంత్ పాటిల్ తెలిపారు. అత్యవసర ( 108, ఫైర్ , అంబులెన్సులు, పోలీసు వాహనాలు) సేవల కోసం పోలీసు వారితో అనుమతి పొందిన వాహనాలు మాత్రమే నిమజ్జన మార్గంలో అనుమతిస్తారు. కర్నూలు ఆర్‌టిసి బస్టాండ్ నుండి రాజ్ విహార్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్, వినాయక్ ఘాట్, గాయత్రి ఎస్టేట్ వరకు ఎటువంటి వాహనాలకు అనుమతి ఉండదు. వాహనాల రాక, పోకల నిషేధం ఉంటుంది. కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి ఆర్టీసి బస్సులు, ఇతర వాహనాలను బళ్లారి చౌరస్తా మీదుగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్, గుత్తి పెట్రోల్ బంక్ , బిర్లా జంక్షన్ , మద్దూర్ నగర్ సర్కిల్ , సి. క్యాంపు మీదుగా నంద్యాల చెక్ పోస్టు వైపు వాహనాల రాక, పోకలు ఉంటాయి. ఆత్మకూరు, నంద్యాల, నందికోట్కూరు, నంద్యాల చెక్ పోస్టు వైపు నుండి నగరంలోనికి వచ్చే వాహనాలు సి. క్యాంపు, బిర్లాగేట్ , గుత్తి పెట్రోల్ బంక్ నుండి కల్లూరు చెన్నమ్మ సర్కిల్ , బళ్లారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్‌టిసిబస్టాండ్‌కు చేరుకుంటాయి. హైదరాబాద్, గద్వాల, అలంపూర్ నుండి వచ్చే వాహనాలు తుంగభద్ర బ్రిడ్జి , సంతోష్ నగర్, బళ్లారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్‌టిసి బస్టాండుకు చేరుకుంటాయి. అనంతపురం, డోన్ నుండి వచ్చే వాహనాలు గుత్తి పెట్రోల్ బంకు, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్‌టిసి బస్టాండ్ చేరుకుంటాయి. నిమజ్జనం పూర్తయిన తర్వాత నిమజ్జన వాహనాలు దేవనగర్ మీదుగా కృష్ణ నగర్ ,కల్లూరు బ్రిడ్జి మీదుగా బయటకు వెళతాయి. జిల్లా ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత , మీడియా కర్నూలు నిమజ్జన ఉత్సవ కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహకారాలు అందించాలని ఎస్పి కోరారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**పాత్రికేయ గణపతి సేవలో జిల్లా ఎస్పీ**

గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కర్నూలు సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించబడిన శేషనాగా గణపతిని ఎస్పి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించడం పర్యావరణ పరిరక్షణలో ఒక మంచి సంకేతమన్నారు. పాత్రికేయ మిత్రులు ఐక్యమత్యంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ప్రశంసనీయమైన విషయన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమన్నారు. అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు జిల్లా ఎస్పిని సత్కరించారు. పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు... మలపల మంజునాథ్ యాదవ్ , రామకృష్ణ , వెంకట సుబ్బయ్య, సాయికుమార్ నాయుడు, కాపు హరినాథ్ రెడ్డి, శ్రీనివాసులు, శ్రీనాథ్ రెడ్డి, అవినాష్ శెట్టి, హరికృష్ణ, మల్లికార్జున, గంగాధర్, ఇస్మాయిల్, ఆసిఫ్,రాఘవేంద్ర, మధు, పరమేష్, విద్యాసాగర్, రామకృష్ణ ప్రసాద్ యాదవ్ పరమేష్ విజయ్ మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

# బి.తాండ్రపాడు సర్పంచికి పితృవియోగం

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**

కర్నూలు మండలం బి తాండ్రపాడు గ్రామ సర్పంచి ఆకే పోగు జయన్న కు పితృవియోగం కలిగింది. జయన్న తండ్రి ఆకుపోగు బెన్నయ్య (76) చాలా కాలంగా శ్వాసకోశ సంబంధ వ్యాధితో బాధపడుతున్నారు. గత పది రోజుల నుంచి వ్యాధి తీవ్రమవడంతో కొత్త బస్టాండు సమీపంలో ఉన్న ఆద్యహాస్పిటల్లో చికిత్స పొందుతూ ఉన్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మంగళవారం సుమారు 6 గంటలకు తుది శ్వాస విడిచారు. బెన్నయ్య తన చిన్ననాటి నుంచి వ్యవసాయ కుటుంబంలో ఉంటూ అత్యంత అట్టడుగు స్థాయి నుంచి శ్రమిస్తూ కుటుంబాన్ని పోషించారు. రాజకీయపరంగా కుమారుడు జయన్నను సర్పంచి స్థాయికి, ఇటీవలే ఆయన కోడలును కోడుమూరు మార్కెట్ యార్డు చైర్మన్ స్థాయికి టిడిపి సీనియర్ నాయకులు, కెడిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో ఎదుగుతూ వచ్చారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఆకుపోగు బెన్నయ్య

# సొసైటీ అభివృద్ధికి సహకరించండి

**సొసైటీ చైర్మన్ తలారి రంగప్ప**

**ప్రజాశక్తి-పత్తికొండ**

పత్తికొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రైతులందరూ పంట రుణాలను సకాలంలో చెల్లించి, సొసైటీ అభివృద్ధికి సహకరించాలని సొసైటీ చైర్మన్ తలారి రంగప్ప పేర్కొన్నారు. మంగళవారం పత్తికొండ సొసైటీ కార్యాలయంలో విలేకరులతో రంగప్ప మాట్లాడుతూ పత్తికొండ మండలంలోని 8000 మంది సొసైటీ సభ్యత్వం తీసుకున్నారని అన్నారు. సొసైటీలో పంట రుణాలు తీసుకోవడానికి పది ఎకరాల లోపు ఉన్న రైతులందరూ అర్హులవుతారన్నారు. ఎకరానికి రూ. 1,90,000, ఉద్యాన పంటలకు రూ. 3,00,000 మంజూరు చేస్తామన్నారు. 90 పైసలు వడ్డీ పడుతుందన్నారు. రుణాలు కావాల్సిన రైతులు నేరుగా సొసైటీ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# డిఎస్‌సి అభ్యర్థుల అనుమానాలు నివృత్తి చేయాలి

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

కర్నూలు జిల్లాలో కొంతమంది అభ్యర్థులను సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు పిలువలేదు. వారి తర్వాత స్థానంలో ఉన్న అభ్యర్థులను సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలిచారు. బిసి బి రిజర్వేషన్లు 2630 ర్యాంకు వచ్చిన మహిళకు వెరిఫికేషన్ కంప్లీట్ చేశారు. అంతకంటే ముందు వరుసలో ఉన్న వారిని పిలువలేదు. బిసిడి రిజర్వేషన్లు కూడా ఇదే పద్ధతిలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరిగినట్లు తెలుస్తుంది. ఎందుకు ఇలా జరిగింది. ముందు ర్యాంక్ వాళ్ళను పిలవకుండా తర్వాత ర్యాంకు వాళ్లను ఎందుకు పిలిచారనే విషయాలను పూర్తిగా అభ్యర్థులకు తెలియజేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి నగేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్ లు ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థులు రోజు డిఇఒ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కొన్ని టెక్నికల్ సమస్య వల్ల పొరపాట్లు జరిగాయని, పరిష్కారం చేస్తాయని చెప్పడం తప్ప సాఫ్ట్‌వేర్ ప్రాబ్లమా? అధికారుల నిర్లక్ష్యమా? ఎందుకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పద్ధతి ప్రకారం జరగలేదని ప్రశ్నించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ రిజర్వేషన్ల అమలులో డిఎస్‌సి అభ్యర్థులకు ఉన్న అన్ని రకాల అనుమానాలను తీర్చాలని డిమాండ్ చేశారు

# పేదలపక్షపాతి డాక్టర్ వైఎస్ఆర్

## -వర్ధంతి వేడుకల్లో వైసిపి జిల్లా అధ్యక్షుడు కాటసాని

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా శరీన్ నగర్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్.వైఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు అర్బన్ 30వ వార్డు షరీన్ నగర్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి వనివాళులర్పించారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో స్థానిక నాయకులు, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు గాజుల శ్వేతరెడ్డి, సాన శ్రీనివాసులు, నారాయణరెడ్డి, వైజాఅరుణ, అక్కిమి హనుమంతరెడ్డి, హేమలత, తిరుమల్ గౌడ్, భీమేశ్వరరెడ్డి, అనుబంధ విభాగాల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ అధ్యక్షులు వివిధ హోదాలలో ఉన్న పార్టీ అధ్యక్షులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ జయంతి వేడుకలో మాట్లాడుతున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**పెద్ద టేకూరులో :** కల్లూరు మండలం పెద్దటేకూరు గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాని వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. వైసిపి మాజీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కల్లూరు మండల నాయకులు పాల్గొన్నారు.

**పత్తికొండ:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోయారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. తుగ్గలిలో వైఎస్ఆర్ వైయస్ 16వ వర్ధంతికి ఆమె హాజరయ్యారు. వైసిపి విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి మోహన్‌రెడ్డి, వైసిపి ఐటి విభాగపు నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు విజయలక్ష్మిలు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ఘన స్వాగతం పలికి పూలమాలలతో సన్మానించారు. వైసిపి స్థానిక నాయకులు పాల్గొనర్నారు.

**సి బెళగల్ :** పేదల గుండెల్లో నిలిచిన ఘనుడు మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖరరెడ్డి అని సచివాలయం మాజీ కన్వీనర్ తులసి రెడ్డి పేర్కొన్నారు. సిబెళగల్‌లో వైఎస్ఆర్ 16 వర్ధంతిలో కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి కోడుమూరు వైసిపి ఇంచార్జి ఆదిమూలపు సతీష్‌ల సారథ్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు.

**నిమజ్జనంలో మృతిచెందిన యువకుడి కుటుంబానికి చేయూత**

ఇటీవల గణేష్ నిమజ్జనంలో మృతిచెందిన వైసిపి కార్యకర్త రుద్రయ్య కుమారుడు చందు (18) మృతి చెందాడు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా రుద్రయ్యకు రూ.30 వేల ఆర్థికసాయం సర్పంచి పాండురంగన్న చేతులమీదుగా అందించారు. ఆ కుటుంబాన్ని ఓదార్చారు.కోడుమూరు: వైఎస్ఆర్ 16వ వర్ధంతిని వైసిపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌కు ఘనంగా నివాళి అర్పించారు. కోడుమూరు జెడ్పిటిసి బి.రఘునాథ రెడ్డి హాజరయ్యారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పత్తికొండలో మాట్లాడుతున్న కంగాటి శ్రీదేవి, సి బెళగల్‌లో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళి, సి బెళగల్‌లో వైసిపి కార్యకర్తకు ఆర్థికసాయం , కోడుమూరులో వైఎస్ఆర్‌కు నివాళి

# క్యాజువాలిటీలో సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీ

**ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని క్యాజువాలిటీ విభాగంలో మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె..వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లకు అందుతున్న వైద్య సేవల గురించి ప్రత్యక్షంగా ఆరా తీశారు. రోగులు , వారి బంధువుల అభిప్రాయాలను స్వీకరించి వారికి అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పేషెంట్లకు మరింత శ్రద్ధ, మర్యాదపూర్వక వైఖరితో పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే దిశగా సూచనలు చేశారు. పేషెంట్లకు తక్షణ సేవలు అందించడంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ వైద్యులకు , క్యాజువల్టి మెడికల్ ఆఫీసర్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమర్జెన్సీ విభాగపు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శారద, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పంచలింగాలలో కేక్ కట్ చేస్తున్న ఎంపి బస్తిపాటి నాగరాజు, సురేష్,కృష్ణ యాదవ్

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడులకు

**కేక్ కట్ చేసిన ఎంపి బస్తిపాటి నాగరాజు**

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**

న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ఎంపి పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా ఎంపీ కేక్ కట్ చేసి పవన్‌కు బర్త్‌డే విషెస్ తెలిపారు.

# ఫ్లోరోసిస్‌పై అవగాహన అవసరం

**ఫ్లోరోసిస్ జిల్లా కన్సల్టెంట్ జి సుధాకర్**

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఈ వ్యాధి సోకితే ఎముకలు పళ్ళు దెబ్బ తింటాయని ఫ్లోరోసిస్ జిల్లా కన్సల్టెంట్ సుధాకర్ తెలిపారు. కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆషా డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శైలేశ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి రోజు థైరాయిడ్ మాత్ర క్రమం తప్పకుండా వేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఉదయాన్నే మాత్ర వేసుకున్నాక 30 నిమిషాల వరకు యెటువంటి ఆహారం తీసుకోకూడదన్నారు. టీ, పాలు ,కాఫీ లాంటివి తీసుకున్నా ట్యాబ్లెట్ పూర్తిగా వంటపట్టదు, దాని ప్రభావం సంపూర్ణంగా ఉండదు అని తెలిపారు. రక్తహీనత, నెలసరి సమయంలో రక్తస్రావం యెక్కువ కావడం, డిప్రెషన్, పిల్లలు కలగక పోవడం, అమ్మాయిలు పొడవు పెరగకపోవడం, నెలసరి అసలు మొదలు కాకపోవడం, పెళ్లి అయ్యాక గర్భం రాకపోవడం, ఒక వేళ వచ్చిన తరచూ సమస్యలు రావడం. గొంతు బొంగురు పోవడం, ముఖం ఉబ్బినట్లు ఉండడం ఇలాంటి లక్షణాలు కనిపిస్తే థైరాయిడ్ పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. ఫ్లోరోసిస్ జిల్లా కన్సల్టెంట్ సుధాకర్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ అనే వ్యాధి వలన దంతాల మీద అడ్డంగా పసుపు రంగు గీతాలు యేర్పడుతాయని దంతాలు గోదుమ రంగులో ఉండడము, చిగుల్లా మధ్య నల్లగా ఉండడం, చాక్ పీసు రంగులోకి మారి, దంతాలు గుంటలు గుంటలుగా యేర్పడి దంతాలు పిప్పి పళ్లుగా తయారవుతాయని తెలిపారు.సిహెచ్ఒ రంగస్వామి, పిహెచ్ఎన్ నారాయణమ్మ, క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు సంపత్, సత్యం, సామాజిక ఆరోగ్య అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## యూరియాను ఎంఆర్‌పి ధరకే అమ్మాలి

**- ఆర్‌డిఒ భరత్ కుమార్**

దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఆర్‌డిఒ

**ప్రజాశక్తి - హాలహర్వి**

ఎరువుల దుకాణ దారులు యూరియాను ఎంఆర్‌పి ధరకే అమ్మాలని, యూరియాను వ్యవసాయ పనులకు మాత్రమే ఉపయోగించాలని పత్తికొండ ఆర్‌డిఒ భరత్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని గూళ్యం గ్రామంలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించవద్దని, అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియాకు ఇతర ఎరువులు లింకు పెట్టరాదని, రైతులు దుకాణదారుల నుంచి విధిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. జె.హొస్సళ్లిలో సరిహద్దులను పరిశీలించారు. హాలహర్విలో క్రాప్ సర్వే నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ, మండల సర్వేయర్ భార్గవి పాల్గొన్నారు.

## రైతు సేవకు ఛైర్మన్ పదవి వరం

**- టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్రరెడ్డి**

ప్రమాణ స్వీకారం చేస్తున్న సర్వారెడ్డి

**ప్రజాశక్తి - కోసిగి**

రైతులకు సేవ చేయడానికి మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి వరం లాంటిదని టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ రామిరెడ్డి, మాజీ సర్పంచి ముత్తు రెడ్డి అధ్యక్షత వహించారు. రాఘవేంద్రరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయి మాట్లాడారు. టిడిపి ప్రభుత్వంలోనే బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమని, రైతుల అభివృద్ధి కోరే ఏకైక ప్రభుత్వమని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డు ఛైర్మన్ చింతలగేని సర్వారెడ్డి, వైస్ ఛైర్మన్ బొగ్గుల తిక్కన్న, 13 మంది డైరెక్టర్లతో మంత్రాలయం మార్కెట్ యార్డు కార్యదర్శి ఎ.రవికుమార్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ యార్డు అధికారులు సూపర్‌వైజర్ మహేశ్వరి, రాఘవేంద్ర, ఎల్‌డిసి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే 'కూటమి' లక్ష్యం

**- మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మాధవరావు దేశాయ్**

**ప్రజాశక్తి - నందవరం**

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నాయకులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మాధవరావు దేశాయ్ తెలిపారు. పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు మంగళవారం తహశీల్దార్ శ్రీనివాసులతో కలిసి స్థల సేకరణకు భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం, ప్రతి కుటుంబానికి ఇళ్ల స్థలాలను ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. వైసిపి హయాంలో తూతూమంత్రంగా కొంతమందికి మాత్రమే ఇళ్ల స్థలాలను ఇచ్చారని చెప్పారు. 5, 7వ వార్డులో సుమారు 150 కుటుంబాలకు ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వారికి సరిపడే విధంగా 7 ఎకరాల పొలాన్ని పరిశీలించామని చెప్పారు. విఆర్‌ఒ రామేశ్వరమ్మ, లక్ష్మన్న, వడ్డేగేరి నరసింహులు, తెలుగు ఈరన్న, చాకలి మల్లికార్జున, రియాజ్, భీమేష్ పాల్గొన్నారు.

భూమిని పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

## స్వచ్ఛ మంత్రాలయంలో భాగస్వాములు కండి

**- శ్రీమఠం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు**

**ప్రజాశక్తి - మంత్రాలయం**

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయాన్ని స్వచ్ఛతగా ఉంచడంలో భాగస్వాములు కావాలని శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు కోరారు. శ్రీమఠం పీఠాధిపతులు ఆదేశాల మేరకు కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ లింబావళి, ఎమ్మెల్యే మంజుల లింబావళి ఆధ్వర్యంలో మంగళవారం సుమారు వెయ్యి మంది భక్తులతో స్వచ్ఛ సుందర మంత్రాలయం కార్యక్రమం చేపట్టారు. పీఠాధిపతులతో పాటు చీపురులు పట్టి పరిశుభ్రం చేశారు. శ్రీమఠం ప్రాకారం, మధ్వ కారిడార్, ప్రధాన రహదారి, తుంగభద్ర నదీతీరం, ఆర్‌టిసి బస్టాండ్, మాధవరం రోడ్డు తదితర ప్రాంతాల్లో భక్తులు చెత్తను సేకరించి శుభ్రం చేశారు. శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, ఇంజినీర్ సురేష్ కోనాపూర్, బెంగళూరు మండల అధ్యక్షులు శ్రీధర్ పాల్గొన్నారు.

# దశమి ఉత్సవాలకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

**- రూ.2.5 కోట్లతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**
**- ప్రభుత్వాస్పత్రి స్థాయి పెంపుదలకు కృషి**
**- ఎమ్మెల్యే బీవీ**

**ప్రజాశక్తి - గోనెగండ్ల**

గోనెగండ్లలో ఈనెల 12 నుంచి శ్రీచింతలముని నల్లారెడ్డి స్వామి దశమి ఉత్సవాలు జరుగుతున్నందున ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల అధికారులు, పంచాయతీ సిబ్బంది చూసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. మంగళవారం గోనెగండ్ల ఎంపిడిఒ కార్యాలయ భవనంలో మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 12, 13, 14వ తేదీల్లో నిర్వహించే దశమి ఉత్సవాలకు గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలు, భక్తులు గుడి దగ్గరకొచ్చి తిరిగి వెళ్లేందుకు ఇబ్బందుల్లేకుండా ట్రాఫిక్, వాహనాల పార్కింగ్‌పై దృష్టి పెట్టి దుకాణదారులకు ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సిఐ విజయ భాస్కర్‌కు సూచించారు. గ్రామంలో గుంతలు పడి బురదమయంగా ఉన్న రోడ్లకు గ్రావెల్ వేసి మరమ్మతులు చేయాలని పంచాయతీ రాజ్, రోడ్డు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు.

**తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి**

గత వైసిపి హయాంలో గోనెగండ్లలో తాగునీటి సమస్యను నిర్లక్ష్యం చేయడంతో నిధులన్నీ వెనక్కి వెళ్లాయని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాను ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి సమస్యను వివరించి వెనక్కి వెళ్లిన నిధులను తిరిగి రప్పించి పనులు ప్రారంభించానని చెప్పారు. గ్రామంలో రూ.2.5 కోట్లతో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ఎస్ ట్యాంకు వద్ద మైక్రో ఫిల్టర్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికీ పరిశుభ్రమైన తాగునీరు అందిస్తామని చెప్పారు.

**ప్రభుత్వాస్పత్రి పరిశీలన**

అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆస్పత్రి డిడిఒ డాక్టర్ రంగ రవళిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 30 పడకలుగా ఉన్న ఆస్పత్రి స్థాయిని గత ప్రభుత్వం కేవలం ఆరు పడకలకు మార్పు చేయడంతో ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది సంఖ్య భారీగా తగ్గిపోయి రోజుకు 300 నుంచి 400గా ఉన్న ఓపి పూర్తిగా పడిపోయిందని గ్రామస్తులు, టిడిపి నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే... ఈ విషయాన్ని ప్రత్యేక సమస్యగా ముఖ్యమంత్రి, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆస్పత్రి స్థాయిని పెంచడంతోపాటు ఆస్పత్రిలో తిరిగి కుటుంబ నియంత్రణ సేవలు, ఎక్స్‌రే యూనిట్ పని చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తహశీల్దార్ పి.రాజేశ్వరి, ఎంపిడిఒ మణిమంజరి, పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు శివశంకర్, శ్రీనివాసులు రెడ్డి, సర్పంచి హైమావతి, చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి సతీష్, టిడిపి నాయకులు తిరుపతయ్య నాయుడు, మహేబూ రహమతుల్లా, మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య, సింగిల్ విండో ప్రెసిడెంట్ తిమ్మారెడ్డి, ఎన్.వి.రామాంజనేయులు, బేతళ జడేసాహెబ్, కాంట్రాక్టర్ షేక్షావలి, గౌసుద్దీన్ రహమతుల్లా పాల్గొన్నారు.

ఆస్పత్రి వద్ద వైద్య సిబ్బందితో ఉన్న ఎమ్మెల్యే బీవీ

## కాలువ వంతెన వెడల్పు పెంచాలి : రైతులు

**ప్రజాశక్తి - హొళగుంద**

ఎల్ఎల్‌సి 214/400 కిలోమీటర్ల వద్ద వంతెన వెడల్పు పెంచాలని మండలంలోని ఇంగలదహాల్ రైతులు, యువకులు కోరారు. మంగళవారం ఎల్ఎల్‌సి ఎస్ఇ నారాయణ నాయక్, సూపర్‌వైజర్, డివిజనల్ ఇంజినీర్లు కాలువలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, యువకులు మాట్లాడారు. తమ గ్రామానికి 1945లో ఈ కాలువ నిర్మించే సమయంలో ఇక్కడ ఈ వంతెన నిర్మాణం చేపట్టారని, వెడల్పు తక్కువగా నిర్మించారని తెలిపారు. ఈ వంతెన మీదుగా ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు, ఇతర వ్యవసాయ వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని, ఈ కాలువ అవతల కొన్ని వందల ఎకరాలకు ఈ వంతెన మీదుగానే వెళ్లాలని చెప్పారు. చాలా సార్లు ఎద్దుల బండ్లు కూడా అటు నుంచి తీసుకొచ్చే సమయంలో కాలువలో పడిపోయాయని, చాలా ప్రమాదాలు కూడా జరిగాయని తెలిపారు. తమ పొలాలను దృష్టిలో ఉంచుకుని వంతెన వెడల్పును పెంచి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఎస్ఇ స్పందిస్తూ... ఈ విషయంపై ఎల్ఎల్‌సి బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీఇచ్చారు. మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచి చంద్రన్న, రంగారెడ్డి, వన్నూర్ సాబ్, మాబుసాబ్, సిద్ధప్ప, పక్కీర, మల్లేష్, ముని, కర్ణ, వీరేష్, కెసిటిఆర్ యూత్ సభ్యులు చంద్రశేఖర్, పండు, హను మంతు, సుభాన్, ఉప సర్పంచి మహంతేష్, రఫిక్ పాల్గొన్నారు.

ఎల్ఎల్‌సిని పరిశీలిస్తున్న అధికారులు

## కౌలు రైతులకు 'అన్నదాత సుఖీభవ' అమలు చేయాలి : నాయకులు

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని ఎపి కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు అబ్దుల్లా కోరారు. మంగళవారం పట్టణంలోని శివనగర్ సచివాలయ ప్రాంతంలో కౌలు రైతుల సమావేశం నిర్వహించారు. అబ్దుల్లా, సిఐటియు మండల కార్యదర్శి బి.రాముడు మాట్లాడారు. ఈనెల 4న ఆదోనిలోని రెవెన్యూ భవన్‌లో కౌలు రైతుల సమస్యలపై కౌలు రైతుల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరి బాబు, జిల్లా కార్యదర్శి రామకృష్ణ హాజరవుతున్నారని చెప్పారు. కౌలు రైతులు కె.బాష, మోహన్, బి.నడిపెన్న, శ్రీరాములు గౌడ్, నరసింహులు, వీరారెడ్డి, షేక్షావలీ, లక్ష్మన్న, కె.కృష్ణ పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

# జన హృదయ నేత వైఎస్‌ఆర్

**- ఘనంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి**

**ప్రజాశక్తి - మంత్రాలయం**

జన హృదయ నేత కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. మంగళవారం వైఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డితో పాటు పలువురు నాయకులు నివాళులర్పించారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో సతీమణి జయమ్మతో పాటు నాయకులు దశరథ రెడ్డి, పిఎ వెంకట్రామిరెడ్డితో కలిసి వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రాలయంలోని రాఘవేంద్ర సర్కిల్‌లో ఉన్న వైఎస్‌ఆర్ కాంస్య విగ్రహానికి వైసిపి మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, వైసిపి నాయకులు గోర్కల్ కృష్ణ స్వామి, జనార్ధన్ రెడ్డి, కురువ మల్లికార్జున, వికెసి రాఘవేంద్ర ఆచారి, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి, వార్డు సభ్యులు వీరారెడ్డి, నాయకులు జిమ్మి అబ్రహాం పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని ఎస్‌కెడి కాలనీ వైసిపి కార్యాలయం నుంచి వైఎస్‌ఆర్ విగ్రహం వరకు ప్రదర్శన చేపట్టారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిలు వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి, వైస్ ఛైర్మన్ నరసింహులు, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, దేవా, వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున, నాగరాజు, నారాయణ ఉన్నారు. **కోసిగిలో** వైఎస్‌ఆర్ విగ్రహానికి వైసిపి జిల్లా కార్యదర్శి పి.మురళీ మోహన్ రెడ్డి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ముందుగా వాల్మీకి మహర్షి, శ్రీఆంజనేయ స్వామి విగ్రహాలకు పూలమాలలు వేశారు. **ఆస్పరి**లోని జగనన్న కాలనీలో ఉన్న వైఎస్‌ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే బి.విరుపాక్షి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ బసవరాజు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. సొసైటీ మాజీ ఛైర్మన్ గోవర్ధన, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహానది, యూత్ విభాగం తాలూకా అధ్యక్షులు అశోక్, యూత్ విభాగం జిల్లా కార్యదర్శి ప్రకాష్, ఎంపిటిసి రాధాకృష్ణ, సర్పంచి వెంకటేష్, మండల మాజీ కన్వీనర్ పెద్దయ్య, నాయకులు తిమ్మప్ప, లక్ష్మన్న, ప్రకాష్, చిన్న రెడ్డి, మోహన్, నాయుడు, రాజశేఖర్, పాండు, ప్రభాకర్ పాల్గొన్నారు. **చిప్పగిరిలో** వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య, ఎమ్మెల్యే విరుపాక్షి తమ్ముడు శ్రీరాములు ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సొసైటీ మాజీ అధ్యక్షులు మల్లికార్జున, ఓబులేసు, కోకన్వీనర్ సత్తిరెడ్డి, సర్పంచులు గోవిందరాజులు, ప్రేమ్ కుమార్, ఎంపిటిసిలు భీమ లింగ, షేకన్న, తిమ్మప్ప, మల్లికార్జున, సుంకన్న, ధర్మేంద్ర, ఈరప్ప, మహానంది, రామచంద్ర పాల్గొన్నారు. **కౌతాళంలో** ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి మండల కన్వీనర్ ప్రహ్లాద చారి ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. కౌతాళం సర్పంచి పాల్ దినకర్, ఉప సర్పంచి సక్రి తిక్కయ్య, మాజీ సర్పంచి అవతారం, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, వడ్డే రాము, అబ్దుల్ సమద్, మాజీ ఉప సర్పంచి ఉమాపతి, రామకృష్ణ, ఇద్రూస్ బాషా, వడ్డే చిన్న హుస్సేని, కబ్బేరు లక్ష్మన్న, పూజారి లింగన్న, ఖాదర్ బాషా, వడ్డే అంజి, ఎంపిటిసి ముకన్నా పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని వైఎస్‌ఆర్ సర్కిల్‌లో వైసిపి మండల కన్వీనర్ కెవి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు ప్రమోద్ కుమార్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, మురళీ నాయుడు, దొరబాబు నాయుడు, కాశీరెడ్డి, కైరవాడి మోహన్ రెడ్డి, గోవిందు పాల్గొన్నారు. **దేవనకొండ**లో జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి భర్త లుముంబా ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలోని వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల నాయకులు పాలకుర్తి హర్షవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తెర్నేకల్ సర్పంచి అరుణ్ కుమార్, కొత్తపేట బాబు, పల్లెదొడ్డి చంద్రన్న పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** వైసిపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర వీరశైవ లింగాయత్ అధ్యక్షులు వై.రుద్ర గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ రఘు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని హెచ్‌బిఎస్ కాలనీలో పూలే, అంబేద్కర్ అనాథాశ్రమానికి, వైఎస్‌ఆర్ సర్కిల్‌లో మానసిక వికలాంగుల పాఠశాలలోని విద్యార్థులకు, శివ సర్కిల్‌లోని వేద సంస్థ అనాథాశ్రమాలకు, గురుదత్త వృద్ధాశ్రమాలకు అన్నదానం ఏర్పాటు చేశారు. **హొళగుంద**లో ఎస్‌బిఐ బ్యాంకు వైస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎం.అమానుల్లా ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ఆదోనిలో ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

ఎమ్మిగనూరులో

ఆస్పరిలో...

చిప్పగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు

కౌతాళంలో


### చెక్కు పోయినది

నేను సి. కిరణ్ కుమార్ అకౌంట్ నెం.62413619103 నేను కర్నూలు పోయి వస్తుండగా నా బ్యాగ్ పోగొట్టుకొని పోయినది. ఆ బ్యాగ్‌లో నా చెక్ ఉన్నది. నా చెక్ నెం. 456936 "518002531004076" 31 ఈ చెక్ మీ బ్యాంక్ కు వస్తే అంగీకరించవద్దు. ఈ చెక్ నిలిపివేయ గలరని మనవి.

ఇట్లు, తమ విధేయుడు
సి.కిరణ్ కుమార్
ఆత్మకూరు. సెల్ : 7382870850



**IN THE COURT OF Addl SENIOR CIVIL JUDGE: KURNOOL**
**A.S. No.45/2020**

The Executive Officer,
Sri Zilla Gorkshana Maha Sangam,
Kurnool. ...Appellant (D5)

**Vs**

1. B. Krishna Murthy S/o Sankaraiah (Died) and others. ...Respondents (Plaintiffs, D1 to D4 and D6, D7)

**NOTICE TO RESPONDENTS**
**Nos. 12,13,14 and 15**

R-12) Smt. B. Leelavathi
W/o late B.Krishna Murthy, Hindu, Major,
R-13) Bhaskara Panthula Mohan
S/o late. B.Krishna Murthy, Hindu, Major,
R-14) Bhaskara Panthula Srinivas Sharma
S/o late. B. Krihna Murthy, Hindu, Major,
R-15) Smt. B. Veenadhari
D/o Late. B.Krishna Murthy, Hindu, Major,
R-12 to 15 are residents of D.No.43/56,
N.R.Peta, Kurnool.

In the above Appeal 45/2020, the Honourable Additional Senior Civil Judge Court, Kurnool, ordered Notices to Respondents Nos. 12, 13, 14 and 15 and posted to 17.09.2025 for your appearance. Hence take notice and appear before the above said Honourable Court on 17.09.2025 at 10.30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so the said Appeal will be decided ex parte.

**(By order of the Court)**
**A.V.Subramanyam,**
Advocate for the Appellant
M.S.R.Nagar, Kurnool.
Cell. No. 94402 94535


# మారని దుస్థితి..!

**- ఆదోనిలో పొంగి పొర్లిన మురుగు కాలువలు**

**ప్రజాశక్తి-ఆదోని**

పట్టణంలో మారని పరిస్థితి. చిన్నపాటి వర్షం కురిసినా మురుగు కాలువలు పొంగిపొర్లి వీధులన్నీ జలమయమవుతున్నాయి. మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రోడ్డుపై వర్షపు నీరు పొంగిపొర్లి మున్సిపల్ కార్యాలయం వద్ద చిన్న పాటి చెరువును తలపించింది. వర్షం కురిసిన ప్రతిసారీ పరిసరాలు బురదమయంగా మారుతున్నాయి. మురుగు కాలువలు పొంగిపొర్లడంతో మురుగునీరు పల్లపు ప్రాంతాల్లో నిలిచి ఆ పరిసరాలంతా అపరిశుభ్రంగా మారుతున్నాయి. పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణం, పాతబస్టాండ్ మైదానం, తిమ్మారెడ్డి బస్టాండ్ ఆవరణం, కోర్టు ఆవరణం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణం బురదమయంగా మారి పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. పాలకులు మారినా పరిస్థితి మెరుగు పడడం లేదంటూ పురవాసులు వాపోతున్నారు.

**మున్సిపల్ కార్యాలయం ముందు మారని పరిస్థితి :** వర్షం కురిసిన ప్రతిసారీ మున్సిపల్ కార్యాలయం ముందు చిత్తడిగా మారుతోంది. పట్టణంలో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించే మున్సిపల్ కార్యాలయం చిత్తడిలోనే ఉంది. తేలికపాటి వర్షం కురిసినా మున్సిపల్ మెయిన్ రోడ్డు నుంచి గేటు మీదుగా పల్లపు ప్రాంతంలో ఉండే మున్సిపల్ కార్యాలయం ఆవరణ ముందు నీరు నిలుస్తోంది. ప్రధాన గేట్ వద్ద కూడా మురుగునీరు నిలవడం వల్ల కార్యాలయంలోకి వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు. నీటితో పాదాలను తడుపుకొని లోపలికి రావాల్సిందే.. అంటూ ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. 2005లో మున్సిపల్ కార్యాలయం సముదాయాన్ని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. నిర్మాణం మొదట్లోనే అప్పటి ఇంజినీర్లు కార్యాలయం ఆవరణం ముందు కనీసం డ్రెయినేజీ సదుపాయం కూడా కల్పించకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిత్యం ప్రజా సమస్యలపై మాట్లాడే కౌన్సిలర్లు కనీసం కార్యాలయం పరిసరాల అపరిశుభ్రత గురించి మాట్లాడకపోవడం విచారకరమని నిలదీస్తున్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో మురుగునీరు నిల్వకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మున్సిపల్ కార్యాలయం ముందు నిలిచిన మురుగునీరు

## హామీల అమలులో 'కూటమి' విఫలం : వైసిపి

**ప్రజాశక్తి - నందవరం**

ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసిపి నాయకులు విమర్శించారు. కూటమి వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు 'ఇంటింటికి రికాల్ టిడిపి మ్యానిఫెస్టో' అనే నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం మండలంలోని హాలహర్వి, ధర్మపురం గ్రామాల్లో వైసిపి మండల అధ్యక్షులు జె.శివారెడ్డి అధ్యక్షతన వైసిపి సీనియర్ నాయకులు కెఆర్.రామకోటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. శివారెడ్డి గౌడ్, కెఆర్.లక్ష్మీకాంత్ రెడ్డి, విరుపాక్షి రెడ్డి పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

## 'జీనియస్ గ్లోబల్'లో మౌలిక వసతులపై విచారణ

**ప్రజాశక్తి - మంత్రాలయం**

స్థానిక జీనియస్ గ్లోబల్ స్కూల్‌లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులపై విచారణ చేపట్టినట్లు ప్రత్యేకాధికారి, ఆదోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దిక్, ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఈరన్న మంగళవారం తెలిపారు. వారు మాట్లాడుతూ... డిఇఒ ఆదేశాల మేరకు విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి సమైక్య సంఘం, యుఎస్ఎఫ్ఐ నాయకులు డిఇఒకు ఫిర్యాదు చేశారని చెప్పారు. జీనియస్ గ్లోబల్ స్కూల్‌లో మౌలిక సదుపాయాలు, భద్రత, ప్లే గ్రౌండ్, ఉపాధ్యాయుల విద్యార్హతలు, రికార్డులను పరిశీలించి నివేదికను డిఇఒకు అందజేస్తామని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.రాఘవేంద్ర, నాయకులు ఉదయ్ కుమార్, శేఖర్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ మండల కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి - హొళగుంద**

అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీని ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణ స్వామి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. సోమవారం అంగన్వాడీ మండల మహాసభ నిర్వహించినట్లు తెలిపారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ హాజరయ్యారని చెప్పారు. మండల గౌరవాధ్యక్షులుగా సి.నాగరాజు, అధ్యక్షులుగా సరస్వతి, కార్యదర్శులు ఎం.లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శిగా లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులుగా ఈరమ్మ, కోశాధికారిగా పరిమళ, కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. 13న అంగన్వాడీ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

## జాతీయ స్థాయిలో విద్యార్థి ప్రతిభ

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

పట్టణానికి చెందిన శ్రీనీలకంఠేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి మహ్మద్ వలీ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జాతీయ స్థాయిలో పాల్గొని సత్తాచాటాడు. జార్ఖండ్ రాష్ట్రం జంషెడ్‌పూర్‌లో ఇటీవల జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ 72 కిలోల పోటీల్లో ద్వితీయ స్థానాన్ని సాధించాడు. మంగళవారం కలెక్టర్ రంజిత్ బాష, క్రీడా అధికారులు, పట్టణానికి చెందిన మల్లెల ఆల్ఫ్రెడ్ రాజ్‌తో పాటు ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు విద్యార్థిని, పిఇటి వెంకటేష్, స్రుజన కుమారి, బసవరాజును ప్రత్యేకంగా అభినందించారు. ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఇన్‌ఛార్జీ మహబూబ్ బాషా, తిమ్మప్ప, కరే కృష్ణ, భీమేష్, లోకేష్, మాదన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

## చిన్నారుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - ఆస్పరి**

మండలంలోని చిగిలి గ్రామంలో ఇటీవల నీటి కుంటలో పడి మృతి చెందిన ఆరుగురు విద్యార్థుల కుటుంబాలకు జనసేన ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 5వ తరగతి చదువుతున్న చిన్నారులు ఈతకు వెళ్లి మృతి చెందడం బాధాకరమన్నారు. పాఠశాలలో ఉన్నంత వరకు ఉపాధ్యాయుల బాధ్యత, ఇంటికొచ్చిన తర్వాత తల్లిదండ్రుల బాధ్యత అని సూచించారు. పాఠశాల నుంచి వచ్చిన తర్వాత చిన్నారులు ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారని తల్లిదండ్రులు గమనించాలని తెలిపారు. రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ ఉదయ్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు అరవింద్ కుమార్, నాయకులు శ్రీనివాసులు, శివ, సోమశేఖర్, వీరేంద్ర, రాఘవేంద్ర, విశ్వనాథ్, అలీ, సురేంద్ర, అంజి, కుమార్, ప్రసాద్, వీరేష్, తిక్కయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE ADONI**
**INSOLVENCY PETITION NO.11/2018**

Between
Padmasale Srinivasulu S/o late Mooki Reddy, Hindu, major, hotel cleaner, resident of Kallubavi village, Adoni Mandal
Cell No.9491819330,
Aadhaar No.230530195069. ...Petitioner

**V/s**

Thumbalabeedu Narayan Reddy and 11 others to whomsoever it may be concern
...Respondents

//As per the Hon'ble Court Orders//

**General Notice**

| S.No. | Name of Debtors |
|---|---|
| 1. | Thumbalabeedu Narayana Reddy, |
| 2. | M/s. Mallikarjuna Finance, Rep. by its Sole Proprietor G. Guru Reddy, |
| 3. | P. Kaulanna, |
| 4. | S. Raju, |
| 5. | N.Sunkamma, |
| 6. | Y. Jayanthi, |
| 7. | Vadde Srinivasulu, |
| 8. | H. Gopal |
| 9. | N. Meghadipathi, |
| 10. | Parvathi |
| 11. | T. Ranganna, |
| 12. | B. Jayalakshmi, |

...Respondents

Petitioner Assets: Open site situated R.D. of Kurnool, S.R.D. of Adoni within the limits of Kallubavi, Adoni Mandal,
Sy.No.391/A Ac.0.05 cents belongs to petitioner
Remaining Ac.0.05 cents belongs petitioner brother P.Thayanna Total Ac.0.10 cents

**Boundaries:**
East: Open site belongs to Dodla Govindu
West: Same Survey number an extent of Ac.0.05 cents belongs to Tayanna
North: Road,
South: Open site belongs to Respondent no.1 and Janardhan Reddy

**Wearing Apparels Two Shirts and Two Lungies.**

Whereas the above named petitioner has filed Insolvency petition under Section 10 of Provincial Insolvency Act to declare the petitioner as insolvent in I.P.No.11/2018 against the respondent no.1 to 13, apart from that if anybody has got any wants (dues) or any objection with regard to the above I.P. petition are hereby direct to appear before this Hon'ble Court on 18-09-2025 at 10-30 AM and answer the said Insolvency petition in I.P.No.11/2018 either personal or through Advocate, otherwise the petition will be decided on merits.

**K.Venkataswamy,**
Advocate for Petitioner, Adoni
Cell No.8790483779


# ఘనంగా పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలు

**ప్రజాశక్తి - ఆస్పరి**

మండలంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ తెర్నేకల్లు వెంకప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ ఉదయ్ కుమార్, జనసేన మండల కార్యదర్శి అరవింద్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు వేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రెయినేజీ లేక ప్రజలు ఇబ్బంది పడేవారని చెప్పారు. జనసేన నాయకులు జగన్నాథ్, శ్రీనివాసులు పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అంతకుముందు రక్తదానం నిర్వహించి పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ బీటీ.నాయుడు, ఎమ్మెల్యే పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు హాజరయ్యారు. మల్లప్పకు సముచిత స్థానం కల్పించే దిశగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ చొరవ చూపాలని అభిమానులు కోరారు. ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ ముజీబ్ అహ్మద్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ, కురుమ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బుద్ధా రెడ్డి, తిమ్మప్ప, టిడిపి నాయకులు భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, జనసేన నాయకులు రేణువర్మ, రాజశేఖర్, పులి రాజు, ప్రకాష్, ఉరుకుంద ఉన్నారు. **మంత్రాలయం**లోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జనసేన పార్టీ ఇన్‌ఛార్జీ బి.లక్ష్మన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి జన సైనికులు రక్తదానం చేశారు. జనసేన నాయకులు బీవీ.రవిచంద్ర, సి.వీరారెడ్డి, బజారప్ప, సుమిత్ర, చిన్న, పెద్దకడబూరు మండల సింగిల్ విండో డైరెక్టర్ అనిమేష, మాదేవా, గోపాల్, అలీ బాష, సి.నరసింహులు, రజాప్, చంద్రశేఖర్, మల్లికార్జున, సయ్యద్, ముదుకప్ప, జైపాల్, ఈరన్న, ఎర్రి స్వామి, సంఘీ నాగరాజ్, తిక్కయ్య, ఈరప్ప, శంకర్ పాల్గొన్నారు. **చిప్పగిరిలో** జనసేన మండల కన్వీనర్ కె.చిరంజీవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. జనసైనికులు దాసరి నవీన్, నేమకల్లు కిరణ్, కొండ మేఘనాథ్, అనిల్, లక్ష్మీకాంత్, పవన్, గణేష్, అశోక్, నాగేష్, అనిల్ పాల్గొన్నారు. **నందవరం** మండలంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు సి.ఎల్లప్ప ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జీ రేఖగౌడ్ ఆదేశాల మేరకు పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నందవరం పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేశారు. చంద్రబాబు నాయుడు, అంజి, ఇర్ఫాన్, బంగారి, తిమ్మప్ప, లింగన్న, వీరశేఖర్, శంకర్, భాస్కర్ పాల్గొన్నారు. **కౌతాళం** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, బాలింతలకు పండ్లు, పాలు, బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. జనసేన మండల కన్వీనర్ రామాంజనేయులు, మెడికల్ ఆఫీసర్ కిరణ్, నాయకులు రాంబాబు, అబ్దుల్ ఖాదర్, సాయిబన్న, మహ్మద్, మహాదేవ్, ఆలం బాష, రాజు, రామాంజి, బసవ, దేవదాస్ పాల్గొన్నారు. **దేవనకొండ** క్రాస్ రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, పంచాయతీ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేశారు. గర్భిణులకు జనసేన పార్టీ వీర మహిళా నాయకులు సరోజమ్మ చీరలు పంపిణీ చేశారు. పారి శుధ్య కార్మి కులకు సన్మానం చేశారు. బడిగింజల రంగన్న, వీరేష్, సుభాన్, కప్పట్రాళ్ల మల్లికార్జున, వెంకట స్వామి గౌడ్, వెలమకూరు సర్పంచి భాస్కర్, ఉచ్చీరప్ప, రామాంజనేయులు, బాలకృష్ణ, వీరయ్య పాల్గొన్నారు.

ఆదోని

ఆస్పరిలో కేక్ కట్ చేస్తున్న వెంకప్ప

మంత్రాలయంలో...



కౌతాళం

## రేషన్ బియ్యం పట్టివేత

**లారీ సీజ్ చేసిన ఆర్డిఓ**

**ప్రజాశక్తి పత్తికొండ**

పత్తికొండ నుండి ఆదోని మార్గమధ్యలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఏపీ 39పి యు 1203 లారీని మంగళవారం పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ తనిఖీ చేసి వాహనాన్ని సీజ్ చేశారు. సుమారు 150 క్వింటాలు బియ్యాన్ని తరలిస్తున్నట్లు తెలిపారు. అక్రమ బియ్యానికి తరలిస్తున్న వారిపై సమగ్ర విచారణ చేపట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ

# జిల్లాతోనే ఆదోని అభివృద్ధి

**- ఆదోని జిల్లా సాధన ఐక్య వేదిక కన్వీనర్ నూర్ అహ్మద్**

**ప్రజాశక్తి - ఆదోని**

వెనుకబడిన ఆదోని అభివృద్ధి చెందాలంటే జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్ కోరారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అంతకుముందు ఆదోని మున్సిపల్ మైదానం నుంచి వివిధ పార్టీలు, ప్రజా, విద్యార్థి, ఉద్యోగ సంఘాల నాయకులు ఆదోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన చేపట్టారు. అక్కడ ధర్నా నిర్వహించారు. కార్యాలయంలోని పరిపాలన అధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నూర్ అహ్మద్ మాట్లాడారు. ఆదోని, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజక వర్గాలు కలిపి ఆదోని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. లేకపోతే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఎపి ఎన్‌జిఒస్ ఆదోని అధ్యక్షులు ఉషారాణి, సిపిఐ నాయకులు అజయ్ బాబు, వీరేష్, ఎంఆర్‌పిఎస్ నాయకులు హనుమంతు, గిడ్డయ్య, బాలస్వామి, జగన్, కాంగ్రెస్ నాయకులు నూర్ మహ్మద్, పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు సుజ్ఞానమ్మ, సిపియుఎస్ఐ నాయకులు కోదండ, బీసీ నాయకులు దస్తగిరి నాయుడు, ఎస్‌డిపిఐ నాయకులు సద్దాం, ఎంహెచ్‌పిఎస్ నాయకులు నరేంద్ర యాదవ్, సద్దాం, హఫీజ్, ఎన్‌టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మోపిరి సూర్య, డిఎస్ఎఫ్ నాయకులు ఉదయ్, పిడిఎస్ఒ నాయకులు తిరుమల, ఆర్‌పిఎస్ఎఫ్ నాయకులు బాలు, బిఎస్‌పి జిల్లా మాజీ అధ్యక్షులు శాంతకుమార్, సిపిఐ ఎంఎల్ నాయకులు మల్లికార్జున, ప్రగతిశీల ప్రజాస్వామ్య మహిళా సంఘం నాయకులు మణి, కర్నూలు ఫ్యాప్టో అధ్యక్షులు భాస్కర్, ఆర్‌యుపిపి నాయకులు ప్రేమ్ కుమార్, ఎసియుసిఎ ఆదోని అధ్యక్షులు ఆనందరాజు, శ్రీధర్, నాయకులు మన్సూర్, ఖాదర్, సమాజ సేవకులు ఆదినారాయణ రెడ్డి, దాదా, హెచ్‌ఆర్‌సి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాల నాయకులు మంజునాథ్, బజారి, హంస ఉద్యోగ సంఘం అధ్యక్షులు బాబు రాజు పాల్గొన్నారు.

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

## హారిజోన్స్ ప్లే స్కూల్‌లో ఘనంగా 'గ్రాండ్ పేరెంట్స్ డే'

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

కర్నూలు నగరంలో గణేష్ నగర్‌లోని హారిజోన్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూలులో ఘనంగా 'గ్రాండ్ పేరెంట్స్ డే' దినోత్సవ వేడుకలు ఛైర్మన్ పి.ప్రదీప్ కుమార్, డైరక్టర్ కె. పావని ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రాండ్ పేరెంట్స్ వేషాధారణలో చేసిన నృత్యం ఎంతో ఆకట్టుకున్నాయి. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను గ్రాండ్ పేరెంట్స్‌తో సమయం ఎక్కువ కేటాయించే అవకాశం పిల్లలకు కల్పించాలన్నారు. అందువల్ల విలువలతో కూడిన విద్యను అందించుటకు వీలువుతుందని తెలిపారు. గ్రాండ్ పేరెంట్స్ ఎక్కువ మంది హాజరై తమ మనోభావాలను పంచుకున్నారు. వివిధ రకాలైన ఆటల పోటీలను గ్రాండ్ పేరెంట్స్‌కు నిర్వహించారు. చివరిగా డైరక్టర్ పావని వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

హారిజోన్స్ ప్లే స్కూరులో గ్రాండ్ పేరెంట్ డేలో నృత్యం చేస్తున్న చిన్నారు

## బాధితునికి చేయూత

**ప్రజాశక్తి - నందవరం**

అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తికి సప్లయర్ వీరేష్, వడ్డే గోపాల్, మీసాల సంపత్ గౌడ్, సిమెంట్ శ్రీను, రాజోలి నాగేష్ ఆర్థిక సహాయం అందించి చేయూతనిచ్చారు. నంద వరం గ్రామానికి చెందిన పెద్ద గంగయ్య కుమారుడు హనుమంతు చాలా రోజులుగా మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. చాలా రోజులుగా ఆయన మంచానికే పరిమితమయ్యారు. వారు స్పందించి బాధితునికి రూ.6 వేలతో మంగళవారం నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బాధితుని కుటుంబం దీనస్థితిలో ఉందని, తమవంతు సహాయంగా నిత్యావసర సరుకులు అందించినట్లు తెలిపారు. వచ్చే నెలలో కూడా సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. గ్రామంలోని వ్యక్తులు ముందుకొచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఆర్థిక సహాయాన్ని అందించడం పట్ల బాధితుడు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బాధితునికి సహాయం అందిస్తున్న దృశ్యం

## అయోడిన్ వినియోగంపై అవగాహన అవసరం

**యుహెచ్‌సి వైద్యులు డాక్టర్ ముసాహిద్ చౌదరి**

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

కర్నూలు నగరంలోని బండిమెట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే మీటింగులో డాక్టర్ ముషాహిద్ చౌదరి అయోడిన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ శరీరంలో అయోడిన్ లోపిస్తే థైరాయిడ్ వస్తుందన్నారు, అయోడిన్ (ఉప్పు) త్వరగా అవిరి అయ్యే లక్షణం ఉంటుందన్నారు. ఎండ వేడిమి లేదా గాలి తగలకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. దానిని గాలి చొరబడని మూత ఉన్న డబ్బాలలో నిలువ చేయాలని తెలిపారు. మనుషుల శారీరక పెరుగుదలకు అభివృద్ధికి ,మానసిక వృద్ధికి , గర్భస్థ పిండం, చిన్న పిల్లల్లో మెదడు ఎదుగుదలకు , పిల్లల్లో తెలివి తేటలకు అయోడిన్ ఎంతో ముఖ్యమని తెలిపారు. గర్భవతులు తీసుకొనే ఆహారంలో అయోడిన్ లేకపోతే ,మంద బుద్ధి కలిగిన లేదా వినికిడి లోపం, మూగతనం వంటి సమస్యలు ఉన్న పిల్లలు పుట్టవచ్చన్నారు. కొన్ని సార్లు గర్భస్రావం కూడా అవుతుందన్నారు. ముఖ్యంగా గర్భవతులు, చిన్న పిల్లలు తప్పకుండా అయోడిన్ ఉన్న ఉప్పునే వాడాలని తెలిపారు. ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్ మాట్లాడుతూ అయోడిన్ (ఉప్పు) లోపం వల్ల వచ్చే రుగ్మతల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని తెలిపారు. హెూటల్స్, రెస్టారెంట్లు, వీధుల్లో ఆహార పదార్థాలు విక్రయించేవారు తక్కువ ధరకే ఉప్పును కొనుగోలుచేసి వంటల్లో వాడుతుంటారన్నారు. దాని కారణంగా చిన్నారుల్లో ఎదుగుదల లోపం, బుద్ధి మాంధ్యం, పెద్ద వయస్సు వారిలో థైరాయిడ్ సమస్యలు వస్తున్నాయని తెలిపారు. అయోడిన్ లోపం వల్ల ప్రబలే ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్లు రద్దు చేస్తాం

**- మున్సిపల్ కమిషనర్ కృష్ణ**

**ప్రజాశక్తి - ఆదోని**

వివరాలు అసంపూర్తిగా ఉన్న వారి పేరుతో ఉన్న టిడ్కో గృహాలను రద్దు చేస్తామని మున్సిపల్ కమిషనర్ కృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. ఆదోని పురపాలక సంఘం పరిధిలో పిఎంఎవై అర్బన్ ఎపి టిడ్కో ద్వారా 2015-16 సంవత్సరంలో 4,720 మందికి ప్రభుత్వం ప్లాట్లు మంజూరు చేసిందన్నారు. అందులో 4,208 ప్లాట్లు ఉచితంగా మంజూరు చేయగా మిగతా 512 ప్లాట్లకు బ్యాంకు రుణం ద్వారా నెలకంతు కట్టే విధానంలో కేటాయించినట్లు తెలిపారు. బ్యాంకు రుణం మంజూరులో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తాయన్నారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు బ్యాంకు రుణం పొందేందుకు వయస్సు పైబడి ఉండడం, బ్యాంకు రుణం నిరాకరించడం, సిబిల్ స్కోర్ తక్కువగా ఉండడం, లబ్ధిదారుడు మరణించి ఉండడం, లబ్ధిదారుడు వలస వెళ్లడం, లబ్ధిదారుడు అనర్హత కలిగి ఉండడం, అనాసక్తి కలిగి ఉండడం, రుణం చేయించుకోవడానికి ఆసక్తి లేకపోవడం వంటి కారణాలు చోటు చేసుకోవడంతో రుణం తిరస్కరించినట్లు చెప్పారు. అలాంటి వారి వివరాల జాబితా వార్డు సచివాలయం, మున్సిపల్ కార్యాలయంలో ప్రచురిస్తూనే జులై 4, 2025న మున్సిపల్ కమిషనర్ పేరుతో లబ్ధిదారులకు నోటీసులు జారీ చేశామన్నారు. అభ్యంతరాలున్న లబ్ధిదారులు ఎవరూ మున్సిపల్ కార్యాలయంలో కానీ, వార్డు సచివాలయంలో కానీ వారి అర్హత గురించి సంప్రదించలేదన్నారు. వివరాలు అసంపూర్తిగా ఉన్నవారు వారి సమ్మతిని మున్సిపల్ కార్యాంలో టిడ్కో విభాగంలో మరో 15 రోజుల్లో అర్జీ దాఖలు చేసుకోవడానికి గడువు ఇస్తున్నామని తెలిపారు. అప్పటికీ వివరాలు సమర్పించకుండా నిర్లక్ష్యం చేస్తే వారి ప్లాట్ల కేటాయింపు రద్దు చేసి, అర్హులకు కేటాయిస్తామని చెప్పారు. అర్హత ఉండి కారణాలున్న వారు తెలియజేసి గృహం పొందాలని సూచించారు.

# హెడ్ నర్సులతో ఆస్పత్రి సూపరింటెండెంట్ సమీక్ష

**ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హెడ్ నర్సులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. సమీక్షా సమావేశంలో నర్సింగ్ సిబ్బంది విధులు, రోగుల పట్ల ప్రవర్తన, ఔషధాల పంపిణీ, శుభ్రత, అత్యవసర పరిస్థితులలో అనుసరించాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వైద్యశాలలో రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి రోగికి సమయానుకూలమైన సేవలు అందించే విధంగా హెడ్ నర్సులకు సూచనలు అందజేశారు. ఆసుపత్రి నిర్వహణలో మెరుగుదల, పారిశుధ్యం, శుభ్రత పై ఆసుపత్రి సిబ్బంది దృష్టి సారించాలని నిర్ణయించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి పేషెంట్‌తో మర్యాదపూర్వకంగా మాట్లాడి, వారికి మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా హెడ్ సిస్టర్లు ప్రత్యేక బాధ్యత వహించాలన్నారు. రోగుల అవసరాలను గమనించి సమయానుకూలంగా చికిత్స అందించేందుకు నర్సింగ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు నర్సింగ్ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తేనే ప్రజలకు నిజమైన మెరుగైన వైద్య సేవలు అందుతాయి అని అన్నారు. ఆసుపత్రిలోని ఆ ఆయా విభాగాల్లో ఉండే హెడ్ సిస్టర్లు ప్రొఫెసర్ ద్వారా రౌండ్స్ పాల్గొనాలని వారికి ఆదేశించినట్లు తెలిపారు. నర్సింగ్ సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత కృషి చేయాలని సూచించారు. డిప్యూటీ సూపరింటెండెంట్, డాక్టర్ శ్రీరాములు, ఇంచార్జ్ సిఎస్ఆర్ఎంఒ, డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ, డాక్టర్ పద్మజ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రి బాయి, నర్సింగ్ హెడ్ సిస్టర్లు తదితరులు పాల్గొన్నారు

## మైనారిటీ వసతి గృహాల్లో వసతుల కల్పనకు చర్యలు

**హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్**

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**

కర్నూలు నగరంలోని బాలుర, బాలికల మైనార్టీ విద్యార్థుల వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ చెప్పారు. మంగళవారం ఆయన వసతి గృహాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు వసతిగృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. కుర్చీలు ప్లేట్లు ఫ్రిడ్జ్ ఇతర వస్తువులను అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్‌టేకర్ కమిటీ అధ్యక్షులు ఇబ్రహీం పాల్గొన్నారు.

## ఘనంగా పోషకాహార వారోత్సవాలు

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

జాతీయ పోషకాహారం వారోత్సవాల సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో పెద్దపాడులో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం పోషకాహార వారోత్సవం నిర్వహించారు. హెడ్మాస్టర్ హరిత అత్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ పాల్గొని మాట్లాడారు. కౌమార దశలో ఉన్న బాలికలు, పోషకాహారం సరిగా తీసుకోవాలని అది చాలా అవసరమన్నారు. ఐరన్ డెఫిషియన్సీ రాకుండా చూసుకోవాలని అందుకే ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో ప్రతిరోజు ఒక అవసరమైన పోషకాహారం అందిస్తోందన్నారు. అదేవిధంగా రక్తహీనత రాకుండా ఐరన్ మాత్రలు క్రమం అందిస్తోందని, డి వార్మింగ్ కూడా నిర్వహిస్తుందని తెలిపారు. విద్యార్థులకు పోషకాహార లోపాల గురించి తీసుకోవలసిన ఆహార పదార్థాల గురించి, హ్యాండ్ వాష్ టెక్నిక్ గురించి పోస్టర్ల రూపంలో ప్రదర్శించి వివరించారు. మెడికల్ ఇంటర్న్లు మెన్సువల్ హైజీన్ గురించి విద్యార్థినులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ నిర్వహించి బహుమతులు ఇచ్చారు. కమ్యూనిటీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రవీణ, డాక్టర్ వెంకటేశ్వర్లు, లెక్చరర్ సురేష్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ సాయిరాం, మాధవ రాజు, సుభాషిణి, పీజీలు, హౌస్ సర్జన్లు పాల్గొన్నారు..